

పెద్దపల్లి పట్టణం తిలక్‌నగర్‌లో ఓటరు సమాచార రసీదుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్ ఖాన్

## ఈనెల 23లోగా ఓటరు రసీదులు అందాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్
- అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ పరిశీలన పూర్తి

పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్, నవంబర్ 20: ఈనెల 23 లోపు ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం పెద్దపల్లిలోని తిలక్‌నగర్‌లో బూత్ స్థాయి అధికారులు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేస్తున్న కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్పు అందే విధంగా బూత్ స్థాయి అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు సమాచార స్లిప్పు అందలేదని ఫిర్యాదు రావద్దన్నారు. ఈ సందర్భంగా తాళాలు రిపేరు చేసే దుకాణ నిర్వాహకుడిని కలిసి ఓటరు సమాచార రసీదులు బూత్‌స్థాయి అధికారులు ముందుగా ఇస్తున్నారా..? అని ఆరా తీశారు. అనంతరం ఓటర్లతో ముజామ్మిల్‌ఖాన్ మట్లాడారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా తమ ఓటును వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### జిల్లాకు 624 అదనపు బ్యాలెట్ యూనిట్లు

జిల్లాకు వచ్చిన 624 అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి దశ పరిశీలన పూర్తి చేశామని ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం పెద్దపల్లి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని ఈవీఎం గోదాంలో ఈవీఎం యంత్రాలను అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 2 బ్యాలెట్ యూనిట్లను వినియోగిస్తామన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి అదనపు బ్యాలెట్ యూనిట్ వినియోగిస్తున్న నేపథ్యంలో జిల్లాకు 624 అదనపు బ్యాలెట్ యూనిట్లు వచ్చాయని వెల్లడించారు. కలెక్టర్ వెంట డీఆర్డీవో అధికారి శ్రీధర్, తహసీల్దార్ రాజ్‌కుమార్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు ప్రకాశ్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వ్యయ వివరాల పరిశీలనకు హాజరుకావాలి

పెద్దపల్లి టౌన్, నవంబర్ 20: పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న అభ్యర్థుల వ్యయ వివరాల పరిశీలన నేటి (మంగళవారం) ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరుగుతుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుమోహన్ తెలిపారు. సోమవారం రాత్రి ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. వ్యయ పరిశీలకులు అశీష్‌యాదవ్, సహాయ పరిశీలకుడు రవిబాబు తనిఖీల కోసం అభ్యర్థులందరికీ నోటీసులు ఇచ్చారన్నారు. వ్యయ వివరాలు సమర్పించని వారిపైన ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## కట్ట రాజనందంకు స్వర్ణ నంది అవార్డు

పెద్దపల్లి, నవంబర్ 20: పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన కట్ట రాజనందం జాతీయ లెజండరీ స్వర్ణ నంది పురస్కారాన్ని ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ జాతీయ విశ్వకర్మ సేవా ట్రస్టు (గుంటూరు వారు) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని త్యాగరాజ గాన సభలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ర్టాల నుంచి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు సామాజిక, రాజకీయ, దేవతారాధన, ఆలయాల పునరుద్ధరణ, వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందజేశారు. ఈ పురస్కారాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన రిటైర్డ్ టీచర్ కట్ట రాజనందం జాతీయ లెజండరీ స్వర్ణ నంది అవార్డును అందుకున్నారు. వీరబ్రహ్మేంద్రస్వామి పదో తరం మనవడు గోవిందస్వామి, సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు తదితరులు కట్ట రాజు నందానికి స్వర్ణ కిరీటం తొడిగి స్వర్ణ నందిని అందజేశారు. అనంతరం ఘనంగా సన్మానించారు.



కట్ట రాజనందంను సన్మానించి స్వర్ణ నంది అవార్డును అందజేస్తున్న గోవిందస్వామి, సినీ నటుడు సంపూర్ణేష్‌బాబు

# కాంగ్రెస్ అంటే సంక్షోభం
# బీఆర్ఎస్ అంటే సంక్షేమం

- నాడు ఎట్లున్న తెలంగాణ ఇప్పుడెట్లయింది
- ప్రజలు ఆలోచించి ఓటేయాలి
- లేదంటే అరిగోస పడాల్సివస్తది
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి



పెద్దపల్లి: గులాబీ కుండువా కప్పుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, చిత్రంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్

ఎలిగేడు, నవంబర్ 20: 'కాంగ్రెస్ వస్తే సంక్షోభాలు తలెత్తుతయ్..కరువు కాటకాలు వత్తయ్..పాలనలో స్థిరత్వం లేక రాష్ట్రం ఆగమయ్యే పరిస్థితి ఉంటది.' అంటూ పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ఉద్ఘాటించారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి రాక ముందు తెలంగాణ ఎట్లున్నదో..నేడు ఏ విధంగా మారిందో.. ప్రజ లు ఆలోచించాలని కోరారు. చెయ్యి గుర్తుకు ఓటేసి కష్టాలు తెచ్చుకోవద్దన్నారు. కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఎలిగేడు, సుల్తాన్‌పూర్, నారాయణపల్లి, శివపల్లి, నర్సాపూర్ గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. కా ర్యకర్తలతో ర్యాలీ తీశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఫ్రీ కరెం ట్, మిషన్ కాకతీయ, రైతు బీమా తదితర పథకాలు అమలు చేశారని చెప్పారు. ప్రజలంతా మావెంటే ఉన్నారని మ నోహర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఎలిగేడులో నిలిచి పోయిన అంతర్గత రోడ్డు వెడల్పు పనులను తిరిగి తమ ప్రభుత్వం రాగానే పూర్తిచేస్తామని, అదే విధంగా గర్రెపల్లి నుంచి సుల్తాన్‌పూర్ శివారు వరకు పూర్తయిన డబుల్ రో డ్డును పెట్రోల్ బంకు వరకు వేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బైరెడ్డి రాంరె డ్డి, జడ్పీటీసీ మండిగ రేణుకారాజనర్సయ్య, ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్‌రావు, ధూళికట్ట విండో మాజీ చైర్మన్ కొక్కిరాల మహేశ్వరరావు, మాజీ ఎంపీపీ లక్ష్మీదుర్గయ్య, ఆర్బీఎస్ మండల, గ్రామ అధ్యక్షులు నార్నేని సుధాకర్‌రావు, కొత్తిరెడ్డి శరత్‌రెడ్డి, లోకపేట మాజీ సర్పంచ్ వొద్ది ప్రసాదరావు, ఎంపీటీసీ కొత్తిరెడ్డి ప్రేమలతాకమలాకర్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ ఎండీ ఖలీల్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నారాయణపల్లి సర్పంచ్ మాడ కొండాల్‌రెడ్డి, ఎలిగే డు ప్యాక్స్ చైర్మన్ జీవీబీ రెడ్డి, సర్పంచులు పెద్దోల్ల ఐల య్య, రాచర్ల కొండయ్యరాజా, గోపు విజేందర్‌రెడ్డి, తంగెళ్ల స్వప్న-కుమార్‌యాదవ్, నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, కల్లెం శ్రీనివాసరెడ్డి, కొత్తిరెడ్డి శాంతిరెడ్డి, కొత్తపల్లి ఆనందరావు, తానిపర్తి సుధాకర్‌రావు, సంజీవరావు, ఉపసర్పంచ్ సబ్బు శ్రీధర్, న్యాతరి పోచాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలిగేడు అంబేద్కర్ కూడలిలో తొగర్రాయి గ్రామస్తుడు బీజేపీ నాయకుడు లింగారెడ్డితో పాటుగా పలువురు ఎమ్మెల్యే దాసరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరిలో ఎలిగేడుకు చెందిన బింగి రాజు సుల్తానాబాద్‌కు చెందిన ప్రేంచందర్‌రావు, వలుస నీలయ్య ఉన్నారు.

### ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు చేయాలి

పెద్దపల్లి, నవంబర్20: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు చేయాలని పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జూలపల్లి మండలం వడ్కాపూర్‌కు చెందిన నాయకులు నరేశ్, సృజన్, నవీన్, అభిలాష్, రాకేశ్, పవన్, వెంకటేశ్, హరీశ్, నరేశ్, ఓదెలు, రమేశ్, రంజిత్, ప్రవీణ్, శ్రీకాంత్, శ్రీనాథ్, ఎండీ బాబా బీఆర్ఎస్‌లో చేరగా గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడారు. కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఉద్బోధించారు. ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టాలన్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే అమలు చేయనున్న పథకాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్, వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, సర్పంచ్ మహంకాళి తిరుపతి, నాయకులు పుల్లూరి శ్రీనివాసరావు, పుల్లూరి కృపాకర్ రావు, ఎర్రోళ్ల రాములు, వేల్పుల ఓదెలు, సుంకె శ్రీను పాల్గొన్నారు.

### సొంత గూటికి చేరిన కార్యకర్తలు

పెద్దపల్లి, నవంబర్ 20: బీఆర్ఎస్ నుంచి పలు పార్టీలోకి వెళ్లిన కార్యకర్తలు తిరిగి సొంత గూటికి చేరుతున్నారు. ఆ పార్టీ నాయకుల విధానాలు నచ్చక తిరిగి గులాబీ కండువా కప్పుకుంటున్నారు. తాజాగా పెద్దపల్లి మండలంలోని తుర్కలమద్దికుంటకు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు కల్వపల్లి విజయ్ కొన్ని రోజుల క్రితం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ విధానాలు నచ్చక తిరిగి సోమవారం పెద్దపల్లిలో మున్సిపల్ చైర్‌పర్సన్ మమతారెడ్డి సమక్షంలో తిరిగి గులాబీ కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రేవెల్లి స్వామి, నాయకులు కాశిపాక వాసు, వెన్నం రవీందర్, లవన్, శ్రీధర్ పటేల్ పాల్గొన్నారు.

# కుట్రల కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

- అభివృద్ధిని చూసి దాసరిని గెలిపించాలి
- పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేతకాని
- కారు గుర్తుకు ఓటేసి దీవించండి
- పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- జూలపల్లిలో ముఖ్యకార్యకర్తల సమావేశం



జూలపల్లి: మండల కేంద్రంలో మాట్లాడుతున్న పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేతకాని

జూలపల్లి, నవంబర్ 20: అసెంబ్లీ ఎన్నికల వేళ అబద్ధపు హామీలు ఇస్తూ ప్రజలను ముంచేందుకు కుట్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని ఓటర్లకు పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేతకాని పిలుపునిచ్చారు. జూలపల్లిలోని 'గోల్డెన్' ఫంక్షన్ హాల్‌లో సోమవారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డితో కలిసి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో వంద సీట్లు గెలుచుకొని మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలని పేర్కొన్నారు. ప్రజలకు మాయమాటలు చెబుతూ మోసం చేస్తున్న కాంగ్రెస్‌ను చిత్తుగా చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అద్భుతమైన సంక్షేమ పథకాలు రూపొందించిన ఘనత బీఆర్ఎస్ సర్కారుకే దక్కిందన్నారు. మనోహర్‌రెడ్డి మూడోసారి గెలిపించుకోవాలని కోరారు. పార్టీలో అలకలు కొత్తేమీ కావని అలుగుడు అలుగుడేనని గుద్దుడు కారు గుర్తుకేనని అన్నారు.

### తలెత్తుకునేలా పని చేయాలి: దాసరి

ప్రతి కార్యకర్త ఎన్నికల్లో తలెత్తుకునేలా పని చేసి మూడోసారి పెద్దపల్లి గడ్డపై విజయబావుట ఎగురవేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కష్టపడ్డ కార్యకర్తలకు కచ్చితంగా గుర్తింపు ఇస్తామని చెప్పారు. పార్టీ కన్నతల్లి లాంటిదని, విబేధాలు పక్కనపెట్టి మూడోసారి గెలుపు దిశగా ముందుకు సాగాలని వివరించారు. యాభై ఏండ్ల పాలనలో ఏమీ చేయని కాంగ్రెస్‌కు ఓట్లు ఎలా వేస్తారని అన్నారు. అబద్ధాల కాంగ్రెస్‌ను భూస్థాపితం చేసే దాకా విశ్రమించవద్దని చెప్పారు. కాగా పార్టీ ప్రచార పాటలకు అనుగుణంగా కార్యకర్తలు కండువాలు గాలిలో తిప్పుతూ నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్, ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి, జూలపల్లి జడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్, వైస్ ఎంపీపీ మొగురం రమేశ్, ఆర్బీఎస్ మండలాధ్యక్షుడు విశారపు వెంకటేశం, పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు మాంకాళి తిరుపతి, బంటు ఎల్లయ్య, కుంటూరి రాజయ్య, ఎంపీటీసీ సభ్యులు తమ్మడవేని మల్లేశం, దండె వెంకటేశం, కత్తెర్ల శ్రీనివాస్, నాయకులు నల్ల మనోహర్‌రెడ్డి, కొత్త రవీందర్, సొల్లు శ్యామ్, తొంటి బుచ్చయ్య, అడప లక్ష్మణ్, కొండపెల్లి కృష్ణమూర్తి, తొగరు శ్రీనివాస్, నాడెం మల్లారెడ్డి, తోట ముత్తులింగం, నాంపెల్లి స్వామి, పొలగాని సతీశ్, సూరిశెట్టి రాజేశం, పుల్లూరి శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.



హాజరైన కార్యకర్తలు